జెండా ఆవిష్కరణకు వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

కులకచర్ల, జనవరి 26 : జెండావిష్కరణకు వెళ్తున్న ఓ ఉపాధ్యాయుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన రామచంద్రాపురం వద్ద చోటు చేసుకున్నది. నగరంలోని జిల్లెలగూడ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఉపాధ్యాయుడిగా పనిచేస్తు-న్న కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి శుక్రవారం ఉదయం బండవెల్కిచర్ల గ్రామం నుంచి జెండావిష్కరణ కార్యక్రమానికి బైక్‌పై బయలుదేరాడు. కొందుర్గు మండలం రామచంద్రాపురం వద్దకు చేరుకోగానే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు బండవెల్కిచర్లకు చేరుకొని భౌతిక కాయానికి నివాళులర్పించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర జాయింట్ సీపీ(అడ్మిన్) జె.పరిమళ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, డీసీపీలు పుష్ప, సురేందర్‌రెడ్డి, టి.రాధేష్ మురళి, శ్వేత పాల్గొన్నారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సీపీ సుధీర్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడ్మిన్ డీసీపీ ఇందిర, అదనపు డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో..

సిటీబ్యూరో, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : సైబరాబాద్ కమిషనరేట్‌లోని పోలీస్ గ్రౌండ్‌లో సీపీ అవినాష్‌మహంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతరం కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 18మంది పోలీసు సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను అందచేశారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్‌నాయక్, క్రైమ్ డీసీపీ నర్సింహ, అడ్మిన్ డీసీపీ రవిచందన్‌రెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాస్‌రావు, మాదాపూర్ డీసీపీ వినీత్, శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ట్రాఫిక్ డీసీపీ డీవీ.శ్రీనివాస్, సైబర్‌క్రైమ్స్ డీసీపీ శిల్పవల్లి, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మచ్చెందర్ రావు మృతి

మల్కాజిగిరి, జనవరి 26 : కంటోన్మెంట్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బింగి మచ్చెందర్ రావు(95) శుక్రవారం అల్వాల్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మృతిచెందారు. ఆయన సతీమణి పద్మావతి, కుమారుడు రమేశ్‌కుమార్ గతంలోనే మరణించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మచ్చెందర్ రావు 1969-73వరకు హైదరాబాద్ జూవనల్ మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జిగా పనిచేశారు. 1978-83వరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి జనత పార్టీ తరపున ఎమ్మెల్యేగా సేవలందించారు.

గోపన్‌పల్లి రంగనాథనగర్‌లో ఆందోళన చేపడుతున్న ఇళ్ల స్థలాల యజమానుల సంఘం అసోసియేషన్ సభ్యులు

గోపన్‌పల్లి రంగనాథనగర్‌లో ఉద్రిక్తత

ఇళ్ల స్థలాల యజమానుల సంఘం అధ్వర్యంలో ఆందోళన

పరిస్థితిని సమీక్షించిన గచ్చిబౌలి పోలీసులు

శేరిలింగంపల్లి, జనవరి 26 : శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి రంగనాథ నగర్ కాలనీలో శుక్రవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగనాథనగర్ ఇళ్ల స్థలాల యజమానుల సంఘం అధ్వర్యంలో ప్లాట్ల యజమానులు అక్కడ ఉన్న ఇనుప భారీకేడ్లను తొలగించి బలవంతంగా లోనికి చొచ్చుకొని వెళ్లి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వివాదాస్పదంగా ఉన్న స్థలంలో భారీకేడ్లను తొలగించి అక్రమంగా ప్రవేశించడం సరికాదని లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకుండా తమ ఆందోళన ఉధ్రుతం చేశారు. లోపలికి ప్రవేశించి టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగించారు. గోపన్‌పల్లి రంగనాథనగర్ ఇళ్ల స్థలాల యజమానుల సంఘం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ 1987లో గోపన్‌పల్లిలో రంగనాథనగర్ పేరిట ఎన్వీ రమణయ్య, పీఆర్ చౌదరి జీపీఏ చేసుకొని మొత్తం 19 ఎకరాల్లో 650 ప్లాట్లతో లేఅవుట్ వేసి విక్రయించారని తెలిపారు. 2005 తర్వాత అదే వ్యక్తులు తమకు విక్రయించారని కొందరు బడాబాబులు ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఈ స్థలం మాదంటు భారీకేడ్లు వేశారని తెలిపారు. 2021 అక్టోబర్ 30న దాదాపు 150 ప్లాట్లలో ఉన్న గదులను జేసీబీలతో కూల్చివేసి స్వాధీన పరుచుకున్నారని పేర్కొన్నారు. అప్పటి నుంచి తమ స్థలాల కోసం పోరాటం చేస్తున్నామని, తిరిగి తమ ప్లాట్లను స్వాధీనం చేసుకోబోతున్నట్లు తెలిపారు.

సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో..

జూబ్లీహిల్స్, జనవరి 26 : హైదరాబాద్ సీఆర్‌పీఎఫ్ సౌతర్న్ సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవంలో ఐపీఎస్ ఐజీపీ చారు సిన్హా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శౌర్య చక్ర పురస్కారంతో పాటు 127 పతకాలు, 64 పాయిస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ (పీజీఎం), 5 రాష్ట్రపతి అవార్డులు, 57 పోలీసు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డీఐజీలు ఆర్.గోపాలకృష్ణ రావు, శివ శంకర, జగన్మోహన్ భగత్, కమాండెంట్ రాజ్‌ముకుట్‌కర్కెట్ట, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సోషల్ స్టార్టప్ ఇంపల్స్ - 2024

కీసర, జనవరి 26 : రాంపల్లి దాయరలోని బాలవికాస్‌లో సోషల్ స్టార్టప్ ఇంపల్స్-2024 సమ్మిట్‌కు సర్వం సిద్ధం చేశామని బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైరీరెడ్డి తెలిపారు. ఈ నెల 27 నుంచి నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో దేశవ్యాప్తంగా సుమారు 700 మంది సామాజిక వ్యాపార వేత్తలు, ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు మరియు పలు వ్యాపార రంగ నిపుణులు పాల్గొని 70కి పైగా సామాజిక వ్యాపార ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మల్కాజిగిరి, జనవరి 26 : ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డుపక్కన నిలిచి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తూంకుంట ప్రాంతానికి చెందిన పండరి నరేందర్(33), సింగాయపల్లికి చెందిన కొమ్ము నరసింహ(32) కూలీగా పనులు చేస్తుంటారు. గురువారం రాత్రి తూంకుంట నుంచి సింగాయపల్లి జవహర్‌నగర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తూ.. హకీంపేటకు చేరుకోగానే రోడ్డుపక్కన నిలిచి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నరసింహ అక్కడికక్కడే మృతిచెందగా.. నరేందర్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుర్చీ తాతకు కౌన్సెలింగ్..

వెంగళరావునగర్, జనవరి 26 : కుర్చీ తాతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుర్చీ మడత పెడ్తానంటూ ఫేమస్ అయిన కుర్చీ తాత అలియాస్ కాలా పాషాను యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్క్ వద్ద మధురానగర్ ఎస్సై ఇక్బాల్ అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై ఇక్బాల్ కథనం ప్రకారం.. కుర్చీ తాత అలియాస్ కాలా పాషా సోషల్ మీడియాలో పరుష పదజాలంతో దూషిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నాడంటూ యాదగిరి నగర్‌లో నివాసముండే వైజాగ్ సత్య అనే యూట్యూబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కాలా పాషాను కృష్ణకాంత్ పార్క్ వద్ద అదుపులోకి తీసుకుని మధురానగర్ పోలీసు స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం మత్తులో అలా మాట్లాడానని కుర్చీ తాత తన తప్పును అంగీకరించడంతో కేసు రాజీ కుదిరినట్టు ఎస్సై తెలిపారు.

కోహెడ మార్కెట్‌కు.. మరో 100 ఎకరాలు సేకరించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కోహెడ మార్కెట్‌ను నిర్మించాలని వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో కోహెడ పండ్ల మార్కెట్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధిపై ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి మంత్రికి వివరించారు. రూ.399.69 కోట్లతో మొదటి దశలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ పండ్లు, కూరగాయల మార్కెట్లను పరిశీలిస్తే.. కోహెడ మార్కెట్‌కు ప్రస్తుత స్థలం సరిపోదని, మరో 50 నుంచి 100 ఎకరాలు సేకరించేలా ప్రణాళికలను చేపట్టాలని సూచించారు. ఫేజ్-1 నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కోహెడ మార్కెట్ స్థలానికి ఓఆర్‌ఆర్ వైపునకు ఎగ్జిట్ ప్రస్తుతం ఉన్న 33 ఫీట్ రోడ్డును విస్తరించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. 2047 వరకు అవసరమైన తీరులో కోహెడ మార్కెట్‌ను నిర్మిస్తున్నట్టు వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు వివరించారు. ఈ సమావేశంలో కోహెడ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ జేఎస్ యాదవ్ (ఢిల్లీ), వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సహకారశాఖ సంచాలకులు హరిత, గడ్డిఅన్నారం మార్కెట్ కార్యదర్శి నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్‌మెంట్

సంస్థ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌ఆర్టీసీలో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల నియామకాలను చేపట్టనున్నట్టు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కారుణ్య నియామకాల కింద 813 మంది కండక్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించామని, వారికి ఆదివారం కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేస్తారని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఐజీ రమేశ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 ల్యాప్‌టాప్‌లను పేద విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. మెడ్‌ప్లస్ వంటి కంపెనీలు ఇచ్చిన సీఎస్‌ఆర్ ఫండ్‌తో విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నట్లు అక్షయ విద్యా ఫౌండర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడ్‌ప్లస్ సీఎఫ్‌ఓ సుజిత్‌కుమార్ మహాతో, ప్రసాద్, జనార్దన్, అరుంధతిరెడ్డి, సాఫియా, రాజశేఖర్, పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

BUSINESS OFFER

★శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588. NT-319804

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, రిటర్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్; 19/04-రామేశ్వరం 24 క్షే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర॥: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★Yoshitha Premium 9th Project Investment Villa Plots Sangareddy, Sadashivpet, Budera, Zaheerabad Commercial 100 Feet Road, DTCP, RERA Approved. Rs. 8,499/- & 29,999/- per Sq.yard. Genuine Buyers only Call: 9059163247. NT-313989

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 6,999/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★ఇబ్రహీంపట్నంనందు HMDA, RERA అప్రూవల్‌తో డెవలప్ చేయబడిన వెంచర్‌నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. 150 & 181 గజాల ప్లాట్లు కలవు. 9381239765, 8179212346. NT-313993

★Shamirpet, Medchal Dist., 194 Sq.yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-313985

★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588. NT-319805

★వీరభద్ర స్వామి టెంపుల్ దగ్గర వీరన్నగూడెంలో 180 గజాల ప్లాట్ సిమెంట్ బ్లాక్‌తో బౌండ్రివాల్, 2 గేట్లు & వాటర్ కలెక్షన్‌తో బొంతపల్లి కామన్, గుమ్మడిదల, సంగారెడ్డి. ఫోన్: 9989682521, 9170100500. NT-319814

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

FLAT FOR SALE

★యాదాద్రి పుణ్యక్షేత్రానికి దగ్గర లగ్జరీ సూట్ రూమ్స్, 1BHK, 2BHK, త్వరలో ప్రారంభం ఓపెన్ ప్లాట్లు కలవు, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

★Filmnagar, Road No: 9, Each Floor one 3BHK 2350 Sft East Facing Deluxe Flat, Parking + 5 Floors, Ready For Occupation. Ph: 9394837900, 8884223388 NT-380

★Neredmet Near Ramakrishna Puram MMTS Rly Stn. 2&3 BHK Dlx Flats. Ready For Occupation, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865 NT-379

★MASABTANK : E/F, 3 BHK (1520 S.ft) Flat, 3 attached Bathrooms, 100% Vastu, Quality interiors, well ventilated, Cupboards, 2 Balconies, 2 Parkings, CCTV:8130802244 NT-319423

PROPERTY FOR SALE

★3 BHK Semifurnished Flat for sale, Shweta Aryan Complex, Block-A, 1950 Sqft, West facing, Gated Community with all Amenities, 1.25 CR negotiable Pipe Line Road, Jeedimetla, Hyderabad, Mob:- 9573145740, 9618517952 NT-08535

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★Wanted Engineering Graduates / Diploma / ITI Freshers as Trainee Engineers in our Factory, located @ Gandhinagar Industrial Area, IDA-Kukatpalli. Contact Castall Technologies, Email: hr@castalltech.com, Ph: 9959223631. NT-45594

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు "లేడీ టెలికాలర్స్" కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం॥లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

CHANGE OF NAME

★I, KAMALA G, D/o. GYARA YADAIAH, R/o. 2-44, Kachwanisingaram, K.V. Rangareddy, Telangana-501301, Qualification SSC shall henceforth be known as KARRE LATHA, D/o. GYARA YADAIAH, W/o. KARRE RAJESH, for the purpose of change of name due to Marriage. NT-313996

CHANGE OF NAME

★It is for general information that I, K.R THANGAMMA wife of late Shri C T SANKARAN residing at H.No.3-7-400/RV/89, Keerthi Richmond Villa Suncity, Hyderabad declare that name of mine has been wrongly written as K.R THANKAMMA in my husband's PPO. The actual name of mine is K.R THANGAMMA wife of late C T SANKARAN for all purposes. NT-311010

LOST

★I, Shobha Iyer W/o. L. Neela Kanta Iyer R/o. 142 Part and 143, H.No. 32-70/43/2/1, Bank Colony, Ramakrishnapuram, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Hyderabad. Lost My Sale Deed Document No: 250/1982, Survey No. 276/1, Admeasuring 398 Sq.yds. Travelling on Bike Yapral to My Residency. If Found. Ph: 9849500904 NT-375

★I, Nazmeen Saba, Resident - 1-195/15; Quarter no: E-16, VST Colony, Nacharam, Hyderabad, Telangana, 500076, lost my Passport (No. T0641864) while travelling near Nacharam bus stop. If any person finds the same please contact me at 9133706533. NT-96334

★I, Siliveri Praneeth Simon, resident - 29-1369/A/1, Deendayal Nagar, Old Safilguda, Hyderabad, Telangana, 500056 lost my passport (No. B2894766) while travelling near Deendayal Nagar bus stop. If found, please contact me 9703030362. NT-96334

★I, NANDIPATI RAMA LAKSHMI W/o: N.CHANDRA SEKHAR REDDY R/o: Kondapur. Lost my Passport No: F9895756 while Shifting House. If found call:9642993696 NT-319815

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205